RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ బుధవారం 21.01.2026 సంపుటి : 03 సంచిక : 50 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Wednesday 21.01.2026 Volume: 03 Issue 50 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## కమలానికి కొత్త సారథి

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్



2




### తెలంగాణ రైజింగ్‌లో

## భాగస్వామ్యం అవ్వండి

2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం

పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి

"ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

5



## చేయికి మసి చెప్పడానికేనా వేమూరి నీతులు

మంత్రులపై కథనాల వెనక మర్మం ఏంటి?

తప్పుడు కథనం అయితే ఎన్టీవీ యజమానిని అరెస్ట్ ఎందుకు చేయలేదు

కట్టుకథ అయితే ఆంధ్రజ్యోతి రాధకృష్ణపై చర్యలు ఉంటాయా?

సహచర మంత్రులపై కథనాలు వస్తుంటే సీఎం కౌంటర్ ఇవ్వరా?

కార్పోరేట్ మీడియాలకు మోకరిల్లితే అంతే

మీడియాలు,నేతల కొట్లాటలో కాంగ్రెస్ ఔట్?

3

మంత్రి కోమటిరెడ్డి..మహిళా ఐఎఎస్‌లపై ఎన్టీవీలో ప్రసారమైన కథనంపై ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ ఓ బాంబు పేల్చారు. తాజాగా ఆయన రాసిన కొత్తపలుకులో ఈ వివాదంలోకి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కని లాగారు.నైని బొగ్గు బ్లాకులను దక్కించుకోవడం కోసమే ఎన్టీవీలో రోత కథనం ప్రసారం అయిందంటూ వేమూరి రాధాకృష్ణ రాయడం కలకలం రేపుతోంది.

### హరీశ్‌ని చూస్తే

## రేవంత్ సర్కార్‌కి వణుకు

•రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండా •ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదు •రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్నిబయటపెట్టినందుకే రేవంత్ సర్కార్ డ్రామాలు •రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు •బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పసలేదని సుప్రీంకోర్టే చెప్పిందని తెలిపారు.



## సినిమా టికెట్ ధరల పెంపుపై హైకోర్టు సీరియస్

ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలి




**హైదరాబాద్, జనవరి 20:** సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ (మిగతా 4లో..)

## ఆఫీసులో శృంగారం

కర్ణాటక డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్ర రావు సస్పెన్షన్



2

సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణకు

## ఆదేశించండి

కిషన్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



2

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్



న్యూఢిల్లీ: బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడిగా మంగళవారం నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీ బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ కే లక్ష్మణ్ చేతుల మీదుగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సర్టిఫికేట్‌ను నితిన్ అందుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడిగా నితిన్ బాధ్యతలు స్వీకరించారు. 45 ఏళ్ల వయసులోనే నితిన్ నబిన్ కీలక పదవిని చేపట్టారు. బీహార్‌లోని బంకిపుర్ సీటు నుంచి ఆయన వరుసగా అయిదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. బీజేపీ దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే నబిన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కుమారుడే ఆయన. బాధ్యతలు స్వీకరించడానికి ముందు మంగళవారం నితిన్ ఢిల్లీలోని పలు ఆలయాలను సందర్శించారు. జెండాలన్, వాల్మీకి, హనుమాన్ గుళ్లతో పాటు గురుద్వారా బంగ్లా సాహిబ్‌ను కూడా ఆయన దర్శించుకున్నారు. నబిన్‌కు కేంద్ర హోంశాఖ జెడ్ కేటగిరీ భద్రతను ఏర్పాటు చేసింది.

## హరీశ్‌ని చూస్తే
# రేవంత్ సర్కార్‌కి వణుకు

- రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండా
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదు
- రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే రేవంత్ సర్కార్ డ్రామాలు
- రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు
- మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని సుప్రీంకోర్టే చెప్పిందని తెలిపారు. సుప్రీం కోర్టు చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా.. రేవంత్ రెడ్డి సర్కార్ నోటీసులు ఇవ్వడమేంటని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. హరీశ్‌రావును చూసి రేవంత్ సర్కార్‌కు వణుకుపుడు తోందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కక్ష సాధింపు చర్యలకు దిగుతు న్నారని అన్నారు. చట్టం, న్యాయస్థానాలపై తమకు పూర్తి గౌరవం ఉందని కేటీఆర్ తెలిపారు. ఏ విచారణకై నా సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడరని తేల్చిచెప్పారు.

# ఆఫీసులో శృంగారం

### కర్ణాటక డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్ర రావు సస్పెన్షన్

బెంగళూరు, జనవరి 20:

కర్ణాటక ప్రభుత్వం డీజీపీ(సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్)గా సేవలంది స్తున్న కె.రామచంద్ర రావును చివరికి సస్పెండ్ చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న కొన్ని వీడియోల్లో రామచంద్ర రావు మహిళలతో అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు ఉండటంతో ఈ మేరకు చర్యలు చేపట్టింది. మంగళవారం ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. రామచంద్ర రావు ప్రభుత్వ ఉద్యోగిగా నిబంధనలు ఉల్లంఘించారని ప్రభుత్వం జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇది ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని.. ఈ క్రమంలోనే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సస్పెన్షన్ సమయంలో ప్రభుత్వ అనుమతి లేకుండా రామచంద్ర రావు హెడ్‌క్వార్టర్స్‌ను విడిచి వెళ్లకూడదని కూడా ఆదేశించింది. కాగా.. ఈ ఉదంతం మీద స్పందించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. సంబంధిత అధికారిపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సోమవారం ఆదేశించిన సంగతి తెలిసిందే.ఇలా ఉండగా.. కర్ణాటకలో డీజీపీ స్థాయి అధికారి అయిన కె.రామచంద్ర రావు రాసలీలల వీడియోలు బహిర్గతం కావడం ఆ రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. తన ఆఫీసులోనే, పోలీస్ డ్రెస్సుతో యువతులతో ఆ సీనియర్ ఐపీఎస్ అధికారి సరసాలాడటం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ (డీసీఆర్‌ఈ) డీజీపీ రామచంద్ర రావు శృంగార చేష్టల వీడియోలు సోమవారం సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. యూనిఫామ్‌లో ఉన్న ఆయన తన ఛాంబర్‌లోనే యువతులను కౌగిలించుకుంటూ, ముద్దులు పెట్టే దృశ్యాలు ఆ వీడియోల్లో చూసి అంతా అవాక్కయ్యారు.వివిధ సందర్భాల్లో తీసిన ఆ వీడియోల్లో ఉన్న ముగ్గురు యువతుల్లో ఒకరు మోడల్ అని తెలుస్తోంది. డీజీపీ రాసలీలల వీడియోలపై స్థానిక మీడియా ఛానళ్లలో ప్రత్యేక కథనాలు హోరెత్తాయి. వీడియోలు వైరల్‌అయిన తర్వాత పోలీస్ శాఖలోనూ తీవ్ర చర్చ సాగుతోంది. పోలీసుల పరువు పోయిందని పలువురు మండిపడుతున్నారు. అయితే.. ఆ వీడియోలు మార్ఫింగ్ చేసినవని.. రామచంద్ర రావు మీడియాతో చెప్పుకొచ్చారు. ఇది తన పరువుకు భంగం కలిగించేందుకు చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఆ వీడియోలు 8 ఏళ్ల క్రితం నాటివని, ఆ సమయంలో తాను బెళగావిలో ఉన్నానన్నారు.ఏపీలోని గుంటూరుకు చెందిన రామచంద్ర రావు 1993 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. 2023లో ఆయన డీజీపీగా పదోన్నతి పొందా రు. వచ్చే జూన్‌లో ఆయన రిటైర్ కానున్నారు. ఆయన పదవీ కాలంలో పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ఆయన పెంపుడు కూతురు, సినీనటి రన్యారావ్ దుబాయ్ నుంచి పలుమార్లు బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చిన విషయం గతంలో దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఎయిర్‌పోర్టు నుంచి రన్యా రావ్ ఎలాంటి చెకింగ్ లేకుండా ప్రొటోకాల్ ద్వారా బయటకు వచ్చేందుకు పోలీస్ వాహనాన్ని వినియోగించారు. ఈ కేసును సిట్ అధికారులు దర్యాప్తు జరిపారు. ఈ క్రమంలో డీజీపీపై అప్పట్లో సస్పెన్షన్ వేటు పడింది.గతేడాది చివర్లో మరోసారి రామచంద్ర రావుకు పోస్టింగ్ ఇచ్చారు.



## సింగరేణి బొగ్గు కుంభకోణంపై
### సీబీఐ విచారణకు
# ఆదేశించండి..
### కిషన్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



సింగరేణి బొగ్గు కుంభకోణంపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ రాశారు. బామ్మర్ది సృజన్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ చేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సిట్ విచారణకు హాజరయ్యే ముందు ఆ లేఖను మీడియా సాక్షిగా హరీశ్‌రావు విడుదల చేశారు. 2024లో తెలంగాణలో ప్రభు త్వం మారిన తర్వాత, సింగరేణిలో టెండర్లలో పాల్గొనడానికి "సైట్ విజిట్ సర్టిఫికేట్" అనే కొత్త నిబంధనను తప్పనిసరి చేశారు. ఈ విధా నం సింగరేణి చరిత్రలో గతంలో లేదని, కోల్ ఇండియా లేదా వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ వంటి సంస్థలు కూడా దీనిని అనుసరించడం లేదని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తక్కువ ధరలకు ఖరారైన టెండర్లను రద్దు చేసి, కొత్త విధానంలో అధిక ధరలకు కాంట్రాక్టులను కట్టబెడుతున్నారని, దీని వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. అక్రమాలపై అంతర్గత లేదా రాష్ట్ర ప్రభుత్వ విచారణ సరిపోదని, కేవలం సీబీఐ విచారణ ద్వారానే వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన కోరారు. 2024 తర్వాత తీసుకున్న టెండర్లు మరియు పాలసీ నిర్ణయాలన్నింటిపై విచారణ జరిపించాలని ఆయన కేంద్ర మంత్రిని డిమాండ్ చేశారు.

# చెప్పడానికేనా....వేమూరి నీతులు?

**మంత్రులపై కథనాల వెనక మర్మం ఏంటి?**
**తప్పుడు కథనం అయితే ఎన్టీవీ యజమానిని అరెస్ట్ ఎందుకు చేయలేదు**
**కట్టుకథ అయితే ఆంధ్రజ్యోతి రాధకృష్ణపై చర్యలు ఉంటాయా?**
**సహచర మంత్రులపై కథనాలు వస్తుంటే సీఎం కౌంటర్ ఇవ్వరా?**
**కార్పోరేట్ మీడియాలకు మోకరిల్లితే అంతే మీడియాలు,నేతల కొట్లాటలో కాంగ్రెస్ ఔట్?**

.........................................

మంత్రి కోమటిరెడ్డి..మహిళా ఐఏఎస్‌లపై ఎన్టీవీలో ప్రసారమైన కథనంపై ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ ఓ బాంబు పేల్చారు.తాజాగా ఆయన రాసిన కొత్తపలుకులో ఈ వివాదంలోకి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కని లాగారు.నైని బొగ్గు బ్లాకులను దక్కించుకోవడం కోసమే ఎన్టీవీలో రోత కథనం ప్రసారం అయిందంటూ వేమూరి రాధాకృష్ణ రాయడం కలకలం రేపుతోంది.నైని బొగ్గు బ్లాకును దక్కించుకుని వందల కోట్ల రూపాయలను కొట్టివేయడంలో ఎన్టీవీ యజమాని అల్లుడుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డుగా ఉన్నాడని అందుకే మంత్రి కోమటిరెడ్డిని దెబ్బతీయడానికి ఓ అనైతిక కథనాన్ని అల్లారని ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ రాశారు.ఈ వ్యవహారంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్టీవీ యాజమాన్యానికి నైని బొగ్గు బ్లాకును కట్టబెట్టడానికి యత్నించారనే ఆరోపణలు చేశారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..మహిళా ఐఏఎస్‌లపై ఎన్టీవీలో ప్రసారం అయిన కథనంతో మనస్థాపం చెందిన ఓ మహిళా ఐఏఎస్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని..దీంతో సీఎం రేవంత్ రెడ్డికి తెలియకుండానే అధికారులు సిట్ ఏర్పాటు చేశారని ఇది ఓ అసాధరణ విషయమని తన కథనంలో వేమూరి రాధాకృష్ణ రాసుకొచ్చారు.అలాగే పత్రికా స్వేచ్ఛ,జర్నలిజం విలువలు,నీతి నియమాలు,కట్టుబాట్లు వంటి అనేక అంశాలను వేమూరి వారు తన కథనంలో సెలవిచ్చారు.మంత్రి కోమటిరెడ్డి విషయంలో ఎన్టీవీ కథనం అత్యంత దుర్మార్గం. ఇందులో ఎలాంటి సందేహం లేదు.ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిందే.పెద్ద మీడియాలు,కార్పోరేట్ మీడియాలకు రాజకీయ పార్టీలు,నేతలు మోకరిల్లితే పరిస్థితి ఎంత దారుణంగా తయారవుతుందో ఎన్టీవీ కథనం ఓ చక్కని ఉదాహరణ.ఈ వ్యవహారంలో ఇప్పుడు ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి కథనం మరింత రచ్చకు దారితీసింది.అసలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయంలో ఎన్టీవీలో ఎందుకు కథనం ప్రసారం అయింది? యాదృచ్ఛికంగా అయిందా? ఏదైనా కుట్రపూరితంగా ఈ కథనం ప్రసారం అయిందా? అనే విషయం తేలాలంటే అందులో పనిచేసే ఉద్యోగులను అరెస్ట్ చేస్తే సరిపోదు.ఆ సంస్థ యజమానిని అరెస్ట్ చేసి విచారణ చేస్తే అసలు విషయం బయటకు వస్తుంది.కానీ ఆ దిశగా ఎందుకో ప్రభుత్వం ప్రయత్నించలేదు.దీంతో ఈ వ్యహారం వెనక ఎవరో ఉన్నారనే అనుమానాలు ఉన్నాయి.తన మాట వినని మంత్రులని అణగదొక్కడానికి సీఎం రేవంత్ రెడ్డే ఇలాంటి కథనాలను తన అనుకూల మీడియాల ద్వారా చేయిస్తున్నాడనే ఆరోపణలు ప్రత్యర్థి పార్టీల నుంచి బలంగా విన్పిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో సదరు ఎన్టీవీ యజమానికి సాన్నిహిత్యం ఉందనే విషయం బాగా ప్రజల్లోకి వెళ్ళడంతో సీఎం రేవంత్‌కి తెలియకుండా ఇదంతా జరిగి ఉంటుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సరే ఏది నిజమో..ఏది అబద్ధమో తేలాలంటే ఎలాంటి ఆధారాలు లేకుండా ఓ అనైతిక కథనం వండివార్చడంపై సదరు ఎన్టీవీ యాజమాన్యం క్షమాపణలు కోరడం చూస్తే ఈ వ్యవహారంలో తమ దగ్గర ఎలాంటి ఆధారాలు లేవని ఒప్పుకున్నట్లయింది.మరి అలాంటప్పుడు ఇందుకు కారణమైన యజమానిని విచారించకుండా ఉద్యోగుల అరెస్ట్‌లతోనే సరిపెట్టుకోవడం అనుమానాలకు ఆస్కారమిచ్చింది.ఈ వివాదంతో రేవంత్ సర్కార్‌కి తీరని డ్యామేజ్ ఏర్పడి సర్కార్ పరువు నవ్వులపాలయింది.ఈ వివాదం సద్దుమణగక మునుపే ఇప్పుడు ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ వేలుపెట్టడం మరింత రచ్చకు దారితీసింది.నైని బొగ్గు బ్లాకుల వ్యవహారమే ఈ రోత కథనానికి కారణమని వేమూరి తన కథనంలో రాయడంతో ఇప్పుడు రేవంత్ సర్కార్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క ఈ వ్యవహారంలోకి రావాల్సి వచ్చింది.అసలు మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి వ్యవహారంకన్నా ముందు మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మీద కూడా దుష్ప్రచారం బాగా జరిగింది.గతంలో మంత్రి కొండా సురేఖ విషయంలో కూడా రచ్చరచ్చ జరిగిన విషయం తెల్సిందే.


## మంత్రుల మీద వరుస వివాదాల కథనాలు?


ఇలా వరుసగా మంత్రులు వివాదాల వలయంలో చిక్కుకోవడం గమనార్హం.అయితే ప్రత్యర్థి రాజకీయ పార్టీలు సహజంగా అధికార పార్టీని దెబ్బతీయడానికి అనేక ఆరోపణలు,విమర్శలు చేస్తుండటం సహజం.కానీ ఇక్కడ స్వంత పార్టీనేతలు,మంత్రుల మీదనే స్వంత పార్టీ నేతలే వ్యూహాత్మకంగా మీడియాలను అడ్డుపెట్టుకుని దెబ్బతీసే రాజకీయాలు చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా ఇలాంటి కుతంత్ర రాజకీయాలతో రేవంత్ సర్కార్ ప్రభ ప్రజల్లో పూర్తిగా మసకబారు తోంది.ప్రత్యర్థి పార్టీలకు అస్త్రాలను స్వయంగా అందిస్తోంది.కార్పోరేట్ మీడియాలు, నక్కజిత్తుల మీడియాల వలలో చిక్కితే సర్కార్ ఎలా బద్నాం అవుతుందో తెలంగాణ రాజకీయ పరిణామాలను చూస్తుంటే అర్థమవుతుంది.ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకతను స్వయంగా ఎలా కొని తెచ్చుకోవచ్చో రేవంత్ పాలనా తీరునే చూస్తే అర్థమవుతుంది.తన క్యాబినెట్‌లో ఉన్న స్వంత మంత్రుల మీద తీవ్రమైన ఆరోపణలు వచ్చిన సందర్భంలో వాటికి సరియైన కౌంటర్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. మంత్రులు,ఎమ్మెల్యేల మీద ఏదైనా ఆరోపణలు వచ్చే సందర్భంలో వివరణ కోసం తనని సంప్రదించాలని ఆ తర్వాతనే వార్తలు రాయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం సభలో చెప్పడం వింతగా ఉంది.అంటే ఏదైనా ఆరోపణలు వస్తే సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్‌చేసి అయ్యా..మీ మంత్రి..మీ ఎమ్మెల్యే మీద ఈ ఆరోపణలు వస్తున్నాయి..మా పత్రికలో కథనం రాయమంటారా? అని రేవంత్ అనుమతి తీసుకోవాలా? అలా అనుమతి కోసం ప్రయత్నిస్తే ఎంతమందికి సీఎం అందుబాటులోకి వస్తారు?అది వీలయ్యే వ్యవహారమేనా? ఆయన ప్రతిస్పందించేది మళ్ళీ ఇదే రాధాకృష్ణ, ఎన్టీవీ నరేంద్రచౌదరి,ఈనాడు కిరణ్‌లకు తప్ప సామాన్యు లకు ఆ అవకాశం ఉంటుందా? అంటే ఎవరైనా ఔనని చెప్పగలరా? మరి తన క్యాబినెట్ మంత్రుల మీద ఆరోపణలు వచ్చిన సందర్భంలో గట్టి కౌం టర్ ఇవ్వకుండా ఇలా అమలుకాని తూతూ మం త్రం ప్రసంగాలు చేయడం రేవంత్‌కే చెల్లింది. అసలు ఇలా తన సీనియర్ మంత్రుల మీద ఆరోప ణలు రావడం వెనక రేవంతే ఉన్నారనే ప్రచారం పైన కూడా రేవంత్ ఇంతవరకూ సరియైన వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. ఇప్పుడు ఉపముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్కపై కథనం రాసిన ఆంధ్ర జ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ సరిగ్గా మూడు నెలల క్రితం ఇదే ఆంధ్రజ్యోతిలో ఓ కథనం రాశారు.సీఎం రేవంత్ రెడ్డి బాగా పరిపాలన చేస్తున్నా..ఆయన మాట సహచర మంత్రులు వినడం లేదని,ఆయనకు ఢిల్లీ అధిష్టానం సరియైన సహకా రాన్ని అందించలేకోతోందని కథనం రాశారు.సీఎం రేవంత్ రెడ్డికి అడుగడుగునా సహచర మంత్రులు, సీనియర్ నేతలు అడ్డుపడుతున్నారని అసలు ఆయ నని లెక్కేచేయడం లేదని ముఖ్యమంత్రిగా రేవంత్ విఫలం చెందుతున్నారని ఆయన సీఎం కుర్చీకి ఎసరుపెడుతున్నారని ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ తన కథనంలో తెగ బాధపడ్డారు.తర్వాత ఇటీవల నూతన సంవత్సర వేళ సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ ఇంటికి వెళ్ళి ఆయనకు నూతన సంవత్సర శుభా కాంక్షలు చెప్పడం అందరినీ ఆశ్చర్యపర్చింది.ఒక రాష్ట్ర సీఎం స్వయంగా ఓ మీడియా అధిపతి దగ్గరికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం ఏంటనే ప్రశ్న సర్వత్రా విన్పించింది.ఎన్నో మీడియాలు, ఎందరో నిజాయితీపరులైన సామాన్య జర్నలిస్టులు ఉండగా కేవలం ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకే సీఎం రేవంత్ శుభాకాంక్షలు చెప్పాలని ఎలా అన్పించింది? అందులో ఉన్న మతలబు ఏంటనే అనుమానాలు కూడా విన్పించాయి. ఆ భేటీ తర్వాత ఇప్పుడు అదే ఆంధ్రజ్యోతిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు నైనీ బొగ్గు బ్లాకుల విషయాన్ని ముడిపెడుతూ కథనం వస్తే అనేక అనుమానాలు రాకమానవు.ఇదే విషయాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనడం గమనార్హం.తనపై వేమూరి రాధకృష్ణ పిట్టకథ,కట్టుకథ అల్లారని ఆయన ఎక్కడ కూర్చుని ఈ కథనం రాశారని? దీని వెనక ఎవరున్నారని త్వరలో తేలుస్తానని అనడం గమనార్హం. అంటే ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాసిన కథనం దురుద్దేశపూరిత కథనం అని,దాని వెనక ఎవరో ఉండి రాపించారని అనుమానిస్తున్నారని ఆయన మాటల ద్వారా తెల్సిపోతుంది.అంటే అటు ఎన్టీవీలో వచ్చిన కథనం...ఇటు ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాల వెనక ఎవరో ఉన్నారని? ఆ ఉన్నది ఎవరు? అనే చర్చ సర్వత్రా ఉంది.మీడియాలు,మీడియాలు కొట్లాడుకుంటూ తమని మధ్యలోకి లాగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అనడం పూర్తిగా హాస్యాస్పదం. మీడియాలు,మీడియాలు కొట్లాడుకుంటూ తమని అనవసరం లాగుతున్నప్పుడు మీరెందుకు మౌనంగా ఉంటున్నారు.ఎన్టీవీలో తప్పుడు కథనం ప్రసారం అయినప్పుడు అక్కడి ఉద్యోగులను అరెస్ట్ చేసి చేతులు దులుపుకుని సదరు యజమానిని ఎందుకు అరెస్ట్ చేయలేదు.ఇప్పుడు ఆంధ్రజ్యోతిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మీదనే తప్పుడు కథనం ప్రసారం అయిందని మీరంటున్నప్పుడు ఆ కథనం స్వయంగా రాసిన వేమూరి రాధాకృష్ణని ఎందుకు అరెస్ట్ చేయరు? ఇలా ఏదైనా చిన్న జర్నలిస్టు లేదా చిన్న మీడియాల ప్రతినిధులు రాసి ఉంటే ఊరుకునేవారా? వారిని కేసులతో వేధించకుండా ఉండేవారా? ఈ సమాధానాలకు రేవంత్ సర్కార్ సరియైన సమాధానాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది.అలా జరగనంతవరకూ అనేక అనుమానాలు.. ఆరోపణలు వస్తూనే ఉంటాయి.ఆరోపణలు, అనుమానాల సంగతి ఎలా ఉన్నా..ఇలాంటి వ్యవహారంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరువు పూర్తిగా గంగలో కల్సిపోతోంది.పదేండ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత దక్కిన సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా ఇలాంటి కార్పోరేట్ మీడియాల వలలో చిక్కి స్వంత పార్టీనే డ్యామేజ్ చేసుకోవడం పూర్తిగా పార్టీని వినాశనం చేసే చర్యగానే మిగిలిపోతుందని పలువురు పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి కార్పోరేట్ మీడియాల్లో వస్తున్న కథనాల వెనక ఎవరున్నారు? స్వంతపార్టీ నేతలా? ప్రతిపక్ష పార్టీ నేతలా? లేక మీడియాల స్వలాభాపేక్షనా? అనే విషయాల మీద అనేక అనుమానాలున్నాయి. ఈ అనుమానాలను నివృత్తి చేయకపోతే నష్టపోయేది పూర్తిగా కాంగ్రెస్ పార్టీనే. ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం రాష్ట్ర మంత్రుల మీద వస్తున్న కథనాల వెనక ఉన్న మర్మం ఏంటని ఆరా తీయకపోతే రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించకతప్పదు.




## ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి నీతులు ఇతరులకేనా?

ఇక ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ కథనం గురించి చర్చలోకి వద్దాం..నైని బొగ్గు బ్లాకులను దక్కించుకోవడానికే ఎన్టీవీ రోత కథనం అని వేమూరి చెప్పడంలో నిజం ఉండొచ్చు.. ఉండకపోచ్చు. ఒకవేళ ఆ కథనంలో నిజం ఉండి ఉంటే అందుకు వేమూరి రాధాకృష్ణని అభినందించాల్సిందే.ఒకవేళ ఏదో కుట్రపూరితంగా ఇలాంటి కథనం వండివార్చినట్లయితే ఖచ్చితంగా వేమూరి మీద చర్యలు తీసుకోవాల్సిందే.మరి ఆ దిశగా రేవంత్ సర్కార్ ఉపక్రమిస్తుందా? లేక ఉత్తుత్తి కంటితుడుపు చర్యలు, ప్రకటనలతో సరిపెట్టుకుంటుందా? అనేది త్వరలో తేలిపోతుంది.ఇక జర్నలిజం..విలువలు..కట్టుబాట్ల గురించి వేమూరి రాధాకృష్ణ చక్కగా తన కథనంలో నీతులు చెప్పారు.అయితే ఆ నీతులు తమకు వర్తించవని వేమూరి చాలా సందర్భాల్లో నిరూపించారు. అసలు ఆంధ్రజ్యోతి సంస్థని ఎంతకి కొనుగోలు చేశారు? కొనుగోలు చేసే సమయంలో ఎంత పెట్టుబడి పెట్టారు?అసలు అంత డబ్బు మీదగ్గర ఆరోజుల్లో ఎక్కడ నుంచి వచ్చింది? అసలు ఆంధ్రజ్యోతి పత్రిక ఎలా లాభాల్లోకి వచ్చింది? వస్తే ఎంత లాభాల్లో ఉంది? అసలు పత్రికా రంగంలో లాభాలు వస్తాయా? సైకిల్ మీద తిరిగే వేమూరి రాధాకృష్ణకి వేలకోట్ల సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించగలిగారు? పవర్ ప్రాజెక్టులు ఎలా వచ్చాయి? ఇలా అనేక ప్రశ్నలకు ఇప్పటికీ వేమూరి రాధాకృష్ణ దగ్గర సమాధానం ఉండదు.ఒకప్పుడు కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముకునేవాడినినని,సైకిల్ మీద తిరిగేవాడినని తనే స్వయంగా చెప్పుకున్న వేమూరి రాధాకృష్ణ వేలకోట్ల సంస్థని ఎలా స్థాపించగలిగారు? అనే ప్రశ్న ఉంది.ఇదంతా నీతిగా,నిజాయితీగా జర్నలిజం చేయడంతోనే సాధ్యమైందా? జర్నలిజంలో రాధాకృష్ణది ఏ పక్షం కాదా? ఎవరికీ కొమ్ముకాయరా? ఉన్నది ఉన్నట్లుగా రాస్తారా? తన టీవీలో వేసే అన్ని కథనాలు నైతికమైనవేనా? తప్పుడు కథనాలు అసలు లేవా? చంద్రబాబుకు కొమ్ముకాయరా? వైఎస్ కుటుంబం మీద ద్వేషపూరిత కథనాలు వేయలేదా? ఇలా సవాలక్ష ప్రశ్నలకు వేమూరి రాధాకృష్ణ సమాధానం చెప్పగలరా? అదేవిధంగా మాజీ గవర్నర్ ఎన్డీ తివారీ రాసలీలలంటూ తన టీవీలో ప్రసారం చేయడం నైతికమేనా? అసలు ఆ వీడియోలు తనే స్వయంగా సేకరించినవా? లేక ఎవరైనా తమకు అందించారా? అనేది రాధాకృష్ణ వచ్చే వారమైనా తన కథనంలో రాయాలి. జర్నలిజంలో నీతి సూక్తులు ప్రతీ ఒక్కరూ చెబుతారు.అవి ఇతరులకి మాత్రమేనని తమకు కాదని వేమూరి వారి కథనాలను,టీవీ ప్రసారాలను చూస్తే తెల్సిపోతుంది.మాజీ మంత్రి పరిటాల రవిని వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో హత్య చేస్తే ఆ హత్యకు నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైఎస్ జగన్‌కి లింకు పెడుతూ..' ఆ గన్..జగన్‌దేనా? అని హెడ్డింగు పెట్టి క్షణాల్లో స్పెషల్ ఎడిషన్ తీయడం ఏ జర్నలిజమో వేమూరివారు చెప్పాలి.విచారణ జరగక మునుపే..నిందితులెవరో తేలకముందే ఓ సీఎంకి బురద అంటించడానికి, ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని ఇరికించడానికి ఆ గన్ జగన్‌దే అంటూ తీసిన ప్రత్యేక ఎడిషన్ ఎవరికోసమో? ఎవరి లాభం కోసమో? ఎవరి మీద ద్వేషంతోనే సరియైన వివరణ ఇచ్చే ధైర్యం వేమూరి రాధాకృష్ణకు ఉంటే నిజంగా ఆయన చెప్పే నీతి సూక్తులు నిజం అనుకోవచ్చు.ఇక ప్రతీ వారం తన టీవీలో ఎవరినో ఒకరిని కూర్చుండబెట్టి అవసరం లేకున్నా వైఎస్ జగన్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తావన తీసుకొచ్చి వారి ఇమేజ్‌ని డ్యామేజ్ చేయాలని





చూసే జర్నలిజంలో ఏం నైతికతో ఉందో వేమూరి వారు చెప్పాలి.అదిగో చంద్రబాబు,ఇదిగో లోకేష్, అదిగో దేవాంశ్ అంటూ నిత్యం ఎవరి భజనలో ఆంధ్రజ్యోతి పత్రిక వెలుగుతుందో అది ఏ నిఖార్సయిన జర్నలిజమో రాధకృష్ణకే ఎరుక.తెలంగాణోద్యమ సమయంలో తెలంగాణవాదాన్ని,తెలంగాణ ప్రజాప్రతినిధులను హేళన చేయడం ఏ విలువలతో కూడిన పాత్రికేయమో వేమూరి రాధాకృష్ణ సెలవివ్వాలి.మీడియాల ఎండీల ఒత్తిడికి తలొగ్గి ఏది పడితే అది ప్రసారం చేయరాదు..ఎండీలు చెప్పినా ఉద్యోగులు వినరాదని మా సంస్థలో అలాంటి గొప్ప జర్నలిజమే చేస్తామని వేమూరి రాధాకృష్ణ నీతులు చెప్పడం బాగానే ఉంది.కానీ ఆ నీతులన్నీ వట్టివనే సంఘటన ఒక్కసారి గుర్తుచేసుకోవాలి.. మాజీ మంత్రి పరిటాల రవి హత్య జరిగిన క్షణాల్లోనే ఆ గన్ జగన్‌దే అంటూ తీసిన ప్రత్యేక సంచికపైన అప్పుడు సెంట్రల్ డెస్క్‌లో ఉన్న ఓ జూనియర్ సబ్‌ఎడిటర్ స్పందించారు. మహాత్మా గాంధీ చనిపోయినప్పుడు ఓ ప్రముఖ పత్రికలో చిన్న కథనం ఇచ్చారని, ఇప్పుడు ఓ ప్యాక్షన్ నేత చనిపోతే ఇలా ప్రత్యేక సంచిక ఇవ్వడం ఏంటి? పైగా ఎలాంటి ఆధారాలు లేకుండా ఎలాం టి విచారణజరగక మునుపే ఇలాంటి కథనం ఇవ్వడం ఏంటని? మాకు ఆంధ్రజ్యోతి జర్నలిజం తరగతుల్లో నీతులు చెప్పారు కదా? ఇప్పుడు ఇలా చేస్తున్నారేంటని అక్కడ సెంట్రల్ డెస్క్‌లో ఉన్న ఆ జూనియర్ సబ్‌ఎడిటర్ పక్కనున్న సీనయర్లతో చర్చించడం నచ్చని వేమూరి రాధాకృష్ణ ఏకంగా ఆ జూనియర్ సబ్‌ఎడిటర్‌ని వెంటనే ఉద్యోగంలో నుంచి తొలగించడం మర్చిపోవడం విడ్డూరం.ఇప్పుడు తమ సంస్థలో ఎండీలు చెప్పినా వినకుండా కథనాలను ప్రసారం చేస్తారని,లేదంటే నిలిపేస్తారని,మా సంస్థలో అలాంటి సంప్రాదయమే ఉందని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుంది తప్ప ఇంకొకటి కాదు.వాస్తవానికి ఆంధ్రజ్యోతిని కొత్తగా ఏర్పాటు సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు బాగా ప్రాధాన్యం ఇచ్చి ప్రజల్లో పత్రిక సర్క్యులేషన్ పెంచుకున్నారు.అనంతరం వైఎస్ సీఎం అయిన తర్వాత పత్రికల అధిపతులు,సంపాదకులతో జరిగిన సమావేశంలో నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గొంతెమ్మ కోర్కెలు కోరిన సందర్భంలో వైఎస్ పట్టించుకోకపోవడంతో సాయంత్రం ఆఫీసులో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నేటి నుంచి వైఎస్ వ్యతిరేక కథనాలు వేయాలంటూ వేమూరి ఊగిపోయిన విషయం నిజంకాదా?ఒకవేళ అలా జరిగి ఉంటే అది నైతికమైన జర్నలిజమేనా? ఇప్పుడు ఎన్టీవీలో రోత కథనం అయితే నాడు పరిటాల రవి హత్య తర్వాత జరిగిన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం కూడా రోత కథనమే అవుతుంది.ఇక ప్రతీసారీ ఎన్నికల సమయంలో ఫేక్ సర్వేల పేరుతో ఆంధ్రజ్యోతిలో వేసిన సర్వేలన్నీ ఎవరు మేలుకోసమే తెల్సిందే కదా? ఇంత పెద్ద నెట్‌వర్క్ అంటూ ఏనాడు సరియైన ఖచ్చితమైన సర్వేలు ఆంధ్రజ్యోతిలో ప్రచురించారో వేమూరి వారు చెప్పాలి.ప్రజల అభిప్రాయాలను ఒక్క పర్సెంటేజ్ అయినా మార్చాలనే దురుద్దేశ్యంతో కథనాలు,తప్పుడు సర్వేలు వేసిన చరిత్రలు మర్చిపోవడం విచారకరం. అదే విధంగా పోటీ మీడియాల ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని గతంలో టీవీ5,సూర్య,సాక్షి వంటి మీడియాల మీద కథనాలు రాయడం ఏ నైతికతో అర్థం కాదు.'అరగుండు ఆయిల్ జిడ్డు' అంటూ న్యూజెన్ ఆయిల్ మీద బ్యానర్ కథనం ఇవ్వలేదా? ఇది టీవీ5 యాజమాన్య ఆర్థిక మూలాలను దెబ్బతీసే చర్యకాదా? ఇక నూతన ఒరవడితో వచ్చిన సూర్య పత్రికని ఆర్థికంగా దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఆ సంస్థ యాజమాన్య భూముల మీద కథనాలు రాయడం ఏ జర్నలిజమో వేమూరి వారు చెప్పాలి? ఇక సాక్షి మీడియా మీద ఎన్ని కథనాలు,ఆ సంస్థ యజమానులు వైఎస్ భారతి మీద ఎలాంటి కథనాలు ప్రసారం అవుతున్నాయో అది ఏ జర్నలిజమో వేమూరి రాధాకృష్ణ సెలవివ్వాలి.ఇక చంద్రబాబు నాయుడికి ఎన్టీఆర్ ఆరోగ్య పథకం తీసేయాలంటూ సలహా ఇచ్చే సందర్భంలో లీక్ అయిన వీడియోలు ఏ జర్నలిజానికి దర్పణమో రాధాకృష్ణ చెప్పగలిగితే ఆయన చెప్పే నీతులన్నీ ప్రతీ ఒక్కరూ తప్పక ఆచరిస్తారు.అలా కాకుండా ఎన్ని నీతులు చెప్పినా..ఎన్ని కథనాలు రాసినా అవన్నీ ఎవరి ప్రయోజనం కోసమో అనే అనుమానాలు ప్రజల్లో ఉంటూనే ఉంటాయి.ఇప్పుడు నైనీ బొగ్గు కథనంలో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా..వేమూరి రాధాకృష్ణ నీతిపలుకులు పలకడం అవి ఎవరి ప్రయోజనం కోసమో..మరెవరిని దెబ్బతీయడానికో అనే అనుమానాలు బలంగా ఉన్నాయి.నీతిని వీడి..నిజాన్ని కప్పి..స్వామి సేవచేసే జర్నలిస్టుకన్నా 'ఇంకొకరు' మేలు అని ప్రసిద్ధ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వర రావు సెలవివ్వడం ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను ముందు చూపుతో అర్థం చేసుకుని చెప్పినవే కావచ్చు.

## జర్నలిజం పతన పాపం అందరిదీ...

ఇప్పుడు జర్నలిజం అంటే మీది ఏ పార్టీ అనే పరిస్థితి ఉంది.అంతలా పార్టీల నీడలో పాత్రికేయ వృత్తి అక్షరాలను దిద్దుకుంటోంది.ఇలాంటి పరిస్థితి రావడానికి అన్ని మీడియాలది,అన్ని పార్టీలది పాపమే.స్వతంత్రంగా వ్యవహరించాల్సిన మీడియాలకు మోకరిల్లి వారిని ఓ మాఫియాల మాదిరిగా తయారు చేసిన ప్రతీ రాజకీయ నాయకుడు పార్టీలు అనుభవించాల్సిందే.ఇక ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండాల్సిన మీడియాలు పార్టీల మీడియాలుగా మారుతూ తప్పుడు కథనాలను వండివార్చుతూ జర్నలిజాన్నే నమ్మని దుస్థితిని తీసుకు రావడంలో నేటి అన్ని అగ్రశ్రేణి కార్పోరేట్ మీడియాలకు వాటా ఉంది.అటు పార్టీలు,ఇటు కార్పోరేట్ మీడియాల నడుమ స్వతంత్రంగా నిజాయితీగా నిఖార్సుగా పత్రికల నిర్వహణ చేపట్టే పాత్రికేయులకు మనుగడే లేకుండా పోయింది. ఇప్పటికైనా ఏది జర్నలిజం? ఎవరిది వ్యాపారం? ఎవరిది నిఖార్సయిన పాత్రికేయం? ఎవరిది ప్రలోభ పాత్రికేయం అనే విషయాల్లో ప్రజల్లో అవగాహన పెరగాలి.అప్పుడే ఫోర్త్‌ఎస్టేట్‌గా పిలవబడే నిజమైన పాత్రికేయం బతకగల్గుతుంది.లేదంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది.ఒకరిమీద ఒకరు కథనాలను వండివార్చుకోవడానికి మాత్రమే మీడియాలు ఉపయోగపడతాయే తప్ప జనాల ప్రయోజనం కోసం కాదు..మరి ఆ దిశగా ప్రతీ ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం ఇదే.

## కాంగ్రెస్ హైకమాండ్ విచారణ చేసేనా?

ఏది ఏమైనప్పటికీ జరుగుతున్న పరిణామాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నాశనం చేసేవే.అసలు క్యాబినెట్ మంత్రుల మీదనే కథనాలు,ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నిజానిజాల సంగతి తేల్చాల్చి.ఒకరిని దెబ్బతీయాడినికి ఇంకొకరు స్వంత పార్టీ నేతలే మీడియాల్లో కథనాలను ప్రసారం చేసేలా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.ఇదే పరిస్థితి ఇలా కొనసాగితే ఈ కార్పోరేట్ మీడియాలే చాలు కాంగ్రెస్ పార్టీని అడ్రస్ లేకుండా చేయడానికి.ఇప్పటికే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రజల్లో చులకనభావం ఏర్పడుతోంది.స్వంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు.పైగా సీఎం రేవంత్ నోటి దురుసుతో అనవసర వివాదాలను కొనితేవడం పార్టీని చావు దెబ్బతీసేదే. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే టీఆర్ఎస్ గద్దెలు కూల్చండంటూ పక్క పార్టీ తెలుగుదేశం పార్టీకి సూచించడం వివాదంగా మారుతోంది.సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేయవచ్చా? అనే చర్చ నడుస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ ఆంధ్రా మూలాలున్న పార్టీలను తెలంగాణలో జీవం పోస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ వాదులు మండిపడుతున్నారు.ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ తెలంగాణ సెంటిమెంట్‌ని రగిలించే అవకాశాన్ని సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా అందిస్తున్నారు.ఈ పరిస్థితులన్నీ బేరీజు వేస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించడానికి దారులు ఇప్పటినుంచే కొందరు వేస్తున్నారనే అనుమానాలు వస్తున్నాయి.ఎవరా? కొందరు? ఏంటా చరిత్ర అని పార్టీ అధిష్టానం ఆరా తీసి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించకపోతే కాంగ్రెస్ అడ్రస్ రాష్ట్రంలో గల్లంతే.అన్నీ అయిపోయాక అయ్యో అనుకుంటే ప్రయోజనం శూన్యమే.మరి ఈ విషయంలో అధిష్టానం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

.........................................

**మానసాని కృష్ణా రెడ్డి**
9618616110
8074124190

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేసిన ఎస్సై

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 20:**




తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు యువకులకు మంగళవారం ఎస్సై సౌజన్య మహేష్ సెల్ ఫోన్లను అందజేశారు. మాదారం శ్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన చిలివేరి సాయికిరణ్ (సాంసంగ్ మొబైల్), రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఊరి సాయికుమార్ (రియల్ మీ మొబైల్) ఫోన్లను పోగొట్టుకున్నారు. వారిద్దరు మాదారం పోలీస్ స్టేషన్లో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వారి మొబైల్ ఫోన్లను వెతికి మళ్లీ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అనుకోకుండా ఎక్కడైనా సెల్ ఫోన్ పడిపోతే వారు ఆన్లైన్లో సి ఈ ఐ ఆర్ పోర్టల్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత పోలీసు శాఖ పూర్తిస్థాయిలో విచారించి మళ్లీ బాధితులకు అందజేస్తుందని చెప్పారు.

# సినిమా టికెట్ ధరల పెంపుపై హైకోర్టు సీరియస్..

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకర వరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించా రు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్–1955 ప్రకారమే ధరల నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా మళ్లీ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలో జంతు గణన ప్రారంభం

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 20:**

బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలో మంగళవారం ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ను అటవీ అధికారులు, సిబ్బంది ప్రారంభించారు. ఈనెల 20 నుండి 25 వరకు ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. మొదటి మూడు రోజులు ప్రతీ బీట్ అటవీ శాఖ నిర్ణయించిన ట్రాన్సాక్ట్ లైన్లో ఉదయం, సాయంత్రం రెండు గంటలు శాఖాహార జంతు గణన చేపట్టారు. చివరి మూడు రోజులు మాంసాహార జంతువులు, భారీ శాకాహార జంతువుల వివరాలను ట్రయల్ బాక్స్ ద్వారా గుర్తించనున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ పూర్ణచందర్ తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది, వాలంటీర్ల సహాయంతో నిర్దేశించిన ఫారెస్ట్ బీట్లలో జంతు గణన నిర్వహించి ఏకలాజికల్ యాప్ నిక్షిప్తం చేయబడుతుందని తెలిపారు. ప్రపంచంలో చేపడుతున్న అతిపెద్ద జంతు గణన సర్వేగా పేర్కొన్నారు.



బెల్లంపల్లి అటవీ రేంజ్ లో జంతు గణన సర్వేలో భాగంగా ట్రయల్ వాక్లో అటవీ స్థితిగతులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎఫ్ ఆర్ వో ప్రవీణ్ నాయక్

# కెనాల్లో బోల్తాపడ్డ క్వాలిస్

**14 మందికి గాయాలు**

**కొండగట్టుకు వెళ్తుండగా ఘటన**



**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, జనవరి 20**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదుకు చెందిన ఓ కుటుంబం వేములవాడలో దర్శనం చేసుకొని కొండగట్టు వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. జేఎన్టీయూ సమీపంలో క్వాలిస్ బ్రేకులు ఫెయిల్ కావడంతో కెనాల్లో పడిపోయింది. క్వాలిస్లో ప్రయాణిస్తున్న ముగ్గురు చిన్నారులకు ఐదుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను జగిత్యాల ఏరియా ఆసుపత్రికి, తీవ్ర గాయాలైన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నేత్ర,అవయవ దానానికి ముందుకు వచ్చిన


# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు

**శరీర దానానికి ముందుకు వచ్చిన వార్డు సభ్యులు కరుణాకర్**

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 20:**



నేత్ర, అవయవదానానికి ముందుకు వచ్చిన సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ అనసూర్య, వార్డు సభ్యులను అభినందిస్తున్న దృశ్యం




శరీర దానానికి ముందుకు వచ్చిన వార్డు సభ్యులు కోట కరుణాకర్ను అభినందిస్తున్న జనహిత సభ్యులు

బెల్లంపల్లి మండలం భూదాకలన్ గ్రామ సర్పంచ్ దాడి నగేష్, ఉప సర్పంచ్ చింతపురి అనసూర్య, వార్డు సభ్యులు ఆవుల రాజన్న, కోట సుధాకర్, ఒరగంటి సంపత్, పాయ బోయిన స్వప్న, రాంపల్లి శ్రీనివాస్, తో పాటు 50 మంది మహిళా సంఘం సభ్యులు నేత్ర, అవయవ దానానికి ముందుకు వచ్చి తమ గొప్ప మనసును చాటుకున్నారు. మంగళవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ గ్రామంలో నేత్ర, అవయవ దాన అవగాహన సదస్సు నిర్వహించారు. నేత్రదానం, శరీర, అవయవ దానం వల్ల ఎంతోమందికి చూపుతోపాటు, ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని జనహిత సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆడెపు సతీష్ కోరడంతో వీరు తమ నేత్ర, అవయవ, శరీరాలు వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని నిర్ణయించుకున్నారు. నేత్ర, అవయవ, శరీర దానాలకు ముందుకు వచ్చిన వారిని అభినందిస్తూ డోనర్ కార్డులు అందజేశారు. శరీర దానానికి ముందుకు వచ్చిన కోట కరుణాకర్ శాలువాతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, వెలుగు కోఆర్డినేటర్ రాజనాల సుందరేష్, జనహిత సేవాసమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి గిరి ప్రసాద్, గౌరవ సలహాదారులు సింగతి తిరుమల్, కార్యవర్గ సభ్యులు మోటపలుకుల అజయ్ లు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌ది బురద బుద్ధి

**విచారణ పేరుతో బీఆర్ఎస్ నేతలకు వేధింపులు**

**హరీశ్‌రావును జైలుకు పంపాలని తహతహలాడుతున్నారు..**

**బొగ్గు కుంభకోణంపై నిలదీసినందుకే హరీశ్ విచారణ**

**వాటాల పంచాయితీలో తేడాలతోనే నైనీ బ్లాక్ టెండర్లు రద్దు**

**బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**

**ఎన్ని సిట్‌లు వేసినా ఎదుర్కొంటాం**

**రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్**

**హైదరాబాద్, జనవరి20**

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సిట్‌లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే హరీశ్‌రావును విచారణ పేరుతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లొసుగులు బయట పెట్టిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాటాల పంచాయితీ వల్లే నైనీ బ్లాక్ టెండర్లను మల్లు భట్టి విక్రమార్క రద్దు చేశారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పెద్ద తప్పు అని కేటీఆర్ తెలిపారు. టెండర్లు వేస్తోన్న వారిపై సృజన్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. నైనీ ఒక్కటే రద్దు చేస్తే సరిపోదని.. సృజన్ రెడ్డి దక్కించుకున్న టెండర్లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదృష్టం అందలం ఎక్కిస్తే.. రేవంత్‌ది మాత్రం బురద బుద్దేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నాళ్లు లీకుల మీద బతుకుతారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎందుకు ఒక్క అధికారిక ప్రెస్‌మీట్ పెట్టరని నిలదీశారు. విచారణ పేరుతో బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ సర్కార్ వేధిస్తోందని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకు భూ అరాచకాలపై సిట్ ఎందుకు వేయటం లేదని ఆయన ప్రశ్నించారు. ఏఐసీసీ



సెక్రటరీ అలంపూర్‌లో రూ.8 కోట్లు డిమాండ్ చేస్తే.. ఎందుకు సిట్ వేయరు. అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగస్వామ్యమైన అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని సూచించారు. కేబినెట్‌లో దండుపాళ్యం బ్యాచ్ ఉందని ఎద్దేవా చేశారు. దందాల నుంచి దృష్టి మరల్చడానికే సిట్ విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ముట్టుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని.. ఇంకా ఆయనను సీఎంగా గుర్తించటం లేదని సెటైర్లు వేశారు.

## తెలంగాణ రైజింగ్‌లో
# భాగస్వామ్యం అవ్వండి

**2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం**

**పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం**

**పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి**

**"ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**

**వాస్తవం:హైదరాబాద్:**

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పారిశ్రామి కాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు.... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూ ఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్‌లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో




కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్ వేర్ మాన్యు ఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి




ఎకో సిస్టం గురించి వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.0, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్)ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

### ఈనెల 23న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో

# వసంత పంచమి వేడుకలు



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 20:** బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గల జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 23న వసంత పంచమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల కార్యదర్శి బాల సంతోష్ తెలిపారు. మాఘశుద్ధ పంచమి శుక్రవారం ఉదయం 8.07 నిమిషాలకు గణపతి పూజ, సంకల్పం, అగ్ని ప్రతిష్టాపన, సరస్వతీ మంత్ర ప్రయుక్త ఏకాదశి గాయత్రి యజ్ఞం, పూర్ణాహుతి అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల అధ్యక్షులు పాత భాస్కర్, ఉపాధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, సహ కార్యదర్శి రాదే శ్యాం కార్వ, కోశాధికారి బాల ప్రశాంత్, క్షేత్ర ఆచార్యులు పూదరి సత్యనారాయణ, ప్రధానాచార్యులు మురుకూరి భాగ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పారు. వివరాలకు 9959194220, 9121 633519 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సింగరేణి ఆర్జీ-1లో సమీక్ష



**జనోదయ, గోదావరిఖని, జనవరి 20:** ఈ నెల 26న నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పట్ల గురించి సింగరేణి ఆర్.జి.1 ఏరియా జి.ఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జియం కార్యాలయ సమావేశ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పరేడ్ కోసం మార్చ్ పాస్ట్, జాతీయ గీతాల మీద సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని, అందరికి అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని ఈ సారి జరుగు వేడుకలు అత్యంత వైభవంగా అంగరంగా వైభంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అలాగే వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు మిఠాయిలు సమకూర్చాలని తెలిపారు. ఇట్టి వేడుకలో అధికసంఖ్యలో వచ్చు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొననున్న నేపథ్యంలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం కె. చంద్ర శేఖర్, డిజియం ఏరియా వర్క్ షాప్ చంద్ర శేఖర్, ప్రాజెక్ట్ అధికారి డి. రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం పారెస్ట్ కర్ణ, సివిల్ డిజియం వర ప్రసాద్, శ్రావణ్ కుమార్, హన్మంత రావు, వీరారెడ్డి పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి

**రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు**

**తిరుపతిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**జనోదయ ,మందమర్రి జనవరి 20:** జిల్లాలో రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు నిరుపేదల రెడ్డి సోదరుల పార్టీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ కొంగల తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీధర్ రెడ్డి లు స్పష్టం చేశారు. పట్టణ ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా నిరుపేద రెడ్డి కులస్తులు అనేక మంది ఉన్నారని సంఘం ఆధ్వర్యంలో వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వారి స్పష్టం చేశారు. రెడ్డి కులస్తులకు ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాల అమలులో తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిని ఎదుర్కొనేందుకు సమిష్టిగా ముందుకు రావాలని వారు కోరారు. పార్టీలకు అతీతంగా రెడ్డి సంక్షేమబ సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లాలోని రెడ్డి సోదరులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రెడ్డి కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈడబ్ల్యూఎస్ పథకంపై కొంతమంది చేస్తున్న వాఖ్యలు తమ మనోభావాలు దెబ్బతీశాయని వెంటనే వారు చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మద్దుల మనోహర్ రెడ్డి, రాజబాబు రెడ్డి, వెంకటరెడ్డి, పోతిరెడ్డి సంజీవరెడ్డి, రాగిడి రాంరెడ్డి, ఇ సమ్మిరెడ్డి, మంద వేణుగోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్



**జనోదయ, మందమర్రి జనవరి 20:** నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్ అని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ నీలయ్య కోరారు. మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె ఫాతిమా కు మంజూరైన రూ 30 వేల చెక్కును మంగళ వారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి, వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాచకొండ కమల మనోహర్ రావ్, పెద్దపల్లి చంద్రకళ, ఆసంపల్లి రాజయ్య, వార్డు సభ్యులు ఎండి షబ్బీర్, నాయకులు రేషవేణి లింగయ్య, అబ్రోజ్, ఎగుడ రాయమల్లు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 20:** కన్నాల గ్రామ శివారులో భూమి కలిగి ఇతర గ్రామాల్లో ఉన్న రైతులు బుధవారం ఉదయం ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు కార్డు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ కోరారు. అంకుశం, బుధ కుర్దు, చాకెపల్లి, చంద్రవెల్లి గ్రామాల రైతులకు మధ్యాహ్నం 12 గంటల తర్వాత చేయించుకోవాలన్నారు. అందుబాటులో లేని రైతులు అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇంతకు ముందు చేసుకున్న రైతులు రెండవసారి చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ ఉన్న మొబైల్ వెంట తీసుకొని రావాలని కోరారు.

## జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలి

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**జనోదయ, గోదావరిఖని, జనవరి 20:** సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం సింగరేణి ఆర్జీ-1 జియం లలిత్ కుమార్, మున్సిపల్ అధికారులతో కలసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా పర్యవేక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కైట్ ఎగిరేసి పండుగ సందడిలో పాల్గొన్నారు. నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము, ధూళిపై చర్యలు తీసుకోవాలి

**-ఏరియా జీఎంకు వినతిపత్రం అందించిన ఎన్జీఓ -**



**జనోదయ, మందమర్రి జనవరి 20:** పట్టణంలోని కేకే ఓపెన్ కాస్ట్ ఇసుక బంకర్ ఫ్యాక్టరీల నుంచి నిత్యం వెలువ డుతున్న దుమ్ము ధూళి, బ్లాస్టింగ్ శబ్దాల నుండి ప్రజలను రక్షించేలా చర్యలు తీసుకోవాలని మదర్ థెరీసా ఎద్యుకే షనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ (ఎన్జీఓ) ప్రతినిధులు కోరారు. ఈ మేర కు మంగళవారం ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణకు వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఎన్జీఓ ప్రతినిధు లు మాట్లాడుతూ దుమ్ము, ధూళి , బ్లా స్టింగ్ శబ్దాల మూలంగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొంటు న్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా అనేక ఇళ్లలో గోడలు, రేకులు పగిలిపోతుండ టంతో పాటు ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి యా జమాన్యం రక్షణ చర్యలు చేపట్టాలని వా రు కోరారు. ఈ కార్యక్రమంలో బోరి గం వెంకటేష్, మాధవన్, వడ్లకొండ కనకయ్య, జక్కని సత్యనారాయణ, అ ల్లంల పవయ్యా, రాముటెంకి దుర్గరాజ్, సీపెల్లి సాగర్‌లు పాల్గొన్నారు.



## అంకితభావంతో పనిచేసి
# లక్ష్యాలను సాధించాలి

**-రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (కార్పొరేట్) అధికారి సి.హెచ్. వెంకటరమణ -**



**జనోదయ,మందమర్రి జనవరి 20:** సింగరేణి ఉద్యోగులు అధికారులు అంకితభావంతో పనిచేసి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (కార్పొరేట్) అధికారి సిహెచ్ వెంకట రమణ సూచించారు. ఏరియాలోని కెకె ఓసిపి ని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణతో కలిసి మంగళవారం ఆ యన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితోనే నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడం సాధ్యమవుతుందన్నారు. బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీసు ను సందర్శించారు. ఈ సందర్భంగా తొలిసారి కార్యాల యా నికి వచ్చిన ఆయనను ఏరియా జీఎం ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జీవిల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్,ఐఈడి డీజీఎం కిరణ్ కు మార్, అకౌంట్స్ (డిజిఎం ) ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ డీజీఎం. దేశాయి, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు
# ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి**



**జనోదయ, హుజురాబాద్ జనవరి 20** ప్రభుత్వాసుపత్రి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఏరియా ఆసు పత్రి సూపరిండెంట్ నారాయణరెడ్డి సూ చించారు. హుజురాబాద్ ఏరియా ఆసు పత్రిని మంగళవారం ఉదయం సాధా రణ తనిఖీల్లో భాగంగా ఆయన సంద ర్శించారు. వార్డులను పరిశీలించి, అక్క డ రోగులకు అందుతున్న వైద్య సేవ లపై ఆరాతీశారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను ఆయన పరిశీలిం చారు. ప్రతి గ్రామం నుండి వచ్చి ఏరి యా ఆసుపత్రిలో ప్రసవం కాగా, అం దరితో పాటు ఏరియా ఆసుపత్రి సిబ్బం దిని ఆయన అభినందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభు త్వ సిబ్బంది, ప్రభుత్వాసుపత్రి సేవలను వినియోగించు కోవడం ద్వారా ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించవచ్చన్నా రు. తద్వారా, పేద వారికి వైద్య సేవలు మరింత ఎక్కువగా అందించవచ్చన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి అయ్యే ప్రతి పేషెంట్‌కు అన్ని విధాలు గా అందు బాటులో ఉంటామని వారు సూచించారు.



## జగిత్యాలలో
# 450 పడకల ప్రభుత్వ ఆసుపత్రి

### మంత్రి,ఎమ్మెల్యే భూమిపూజ



**జనోదయ,జగిత్యాల ప్రతినిధి,జనవరి 20**

జగిత్యాల జిల్లా కేంద్రంలో 235 కోట్ల రూపాయలతో నిర్మిం చనున్న 450 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా 23.5 కోట్లతో నిర్మిం చిన క్రిటికల్ కేర్ బ్లాక్, 3 కోట్లతో సెంట్రల్ మెడిసిన్ స్టోర్, టీఆర్ నగర్?లో 1.5 కోట్లతో నిర్మించిన వయోవృద్ధుల సద నం, బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెం టర్‌ను ప్రారంభించారు.ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మా ట్లాడుతూ, ఎన్ ఎమ్ సి మార్గదర్శకాలకు అనుగుణంగా మెడి కల్ కాలేజీకి అవసరమైన 150 పడకలతో కలిపి జగిత్యాల కు మొత్తం 650 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిం దన్నారు. 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ వల్ల రోడ్డు ప్రమాదాలు, అత్యవసర ప్రసూతి కేసులకు మెరుగైన వైద్యం లభిస్తుందని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చొరవతో 40 కోట్ల నిధులతో మెడికల్ కాలేజీ పనులు వేగంగా జరుగు తున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

**జనోదయ : మంచిర్యాల**



టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడి యారం శ్రీహరి ఆధ్వర్యంలో మంత్రి గ డ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాలలో మంత్రి స్వగృహంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మంత్రితో ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తూ ఉద్యోగుల కు రావలసిన పెండింగ్ డీఏలు, పిఆర్సి, బకాయిలను ఇప్పించాలన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏనుముల రేవం త్ రెడ్డితో ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తాన న్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎ న్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూము ల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కు మార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి,అంజయ్య, కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్, రాజు సంయుక్త కా ర్యదర్శిలు సునీత, ప్రభ, సురేందర్, రోశ య్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజ య్, ప్రశాంత్, లక్సెట్టిపేట యూనిట్ అధ్య క్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,చెన్నూరు యూనిట్ అధ్య క్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్య క్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు,సరిత పాల్గొన్నారు.

# మేడారం జాతరకు 4,000 ప్రత్యేక బస్సులు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, జనవరి20 :** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 సెంటర్ల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆరచవతీతీచంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చే టప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపా రు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50 ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించా రు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూలైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# నితిన్ నబీనే నా బాస్

**పార్టీ కార్యకర్తగా ఆయన ఆదేశాలను పాటిస్తా.. ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, జనవరి 20:** బీజేపీ కార్యకర్తనైన తనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బాస్ అని ప్రధాని మోదీ అన్నారు. పార్టీ పరంగా ఆయన చేసే సూచనలను పాటిస్తానని తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బిహార్‌కు చెందిన నితిన్ నబీన్(45) మంగళవారం ఆ బాధ్యతలు స్వీకరించారు. న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ కె. లక్ష్మణ్.. తొలుత నితిన్ నబీన్ ఎన్నికను ప్రకటించారు. అనంతరం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమక్షంలో నితిన్ నబీన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లా డుతూ.. పార్టీకి సంబంధించిన విషయాల్లో నితిన్ నబీన్ తనకు బాస్ అని స్పష్టం చేశా రు. తనతోపాటు పార్టీలో ఉన్నవారందికీ నితినే అధ్యక్షుడని పేర్కొన్నారు. బీజేపీ నడిపించడమే కాక మిత్రపక్షాలను సమన్వయం చేసుకునే బాధ్యత కూడా నితినేదేనని అన్నారు. 1981-1996 మధ్య కాలంలో జన్మించిన నబీన్ ఈ సహస్రాబ్ది నేత అని, భారత దేశంలో జరిగిన మార్పులన్నీ ప్రత్యక్షంగా చూసిన తరానికి చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. బాల్యంలో రేడియోలో వార్తలు విన్న తరం నుంచి ఏఐని ఉపయోగించడంలో ఆరితేరిన తరం వరకూ నితిన్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. బీజేపీ అధ్యక్షులు మారినా ఆదర్శాలు మారవని స్పష్టం చేశారు. గౌరవనీయులైన నితిన్ నబీన్ అంటూ ప్రసంగించిన ప్రధాని మోదీ.. గత 11 ఏళ్లలో తన హయాంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. తన పనిని అధ్యక్షుడి ముందు ఉంచానని, ఆయన ఆదేశాలు, సూచనలు కోసం ఎదురుచూస్తున్నానని వ్యాఖ్యానించారు. అక్రమ చొరబాట్లతో దేశ భద్రతకు ముప్పు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వాల పట్ల సానుకూలంగా ఉన్న వారిని, జర్నలిస్టులను అర్బన్ నక్సల్స్ బెదిరిస్తున్నారని తెలిపారు.ఇక, పార్టీ నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాన సేవకుడుగా పనిచేస్తూ కార్యకర్తలకు ప్రేరణగా నిలిచారని కొనియాడారు. ఓ సామాన్య కార్యకర్తను పార్టీలో అగ్రస్థానానికి ఎంపిక చేసినందుకు కృత జ్ఞతలు తెలిపారు. రాజకీయాలు స్వల్పకాలిక ప్రయోగం కాదని, దీర్ఘకాలిక బాధ్యత అని భావించాలని కార్యకర్తలకు సూచించారు. తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరిలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు శ్రమించాలని, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.





## తిరుపతన్న.. ప్రణీత్‌రావు, శ్రవణ్‌రావుకు

# అన్ని సార్లు ఫోన్లెందుకు చేశారు?

**నంబర్లు ఇచ్చి ఫోన్లు ట్యాప్‌చేయాలని కోరారా?**

**మాజీ మంత్రి హరీశ్ రావుకు సిట్ ప్రశ్నలు**

**ఏడున్నర గంటలపాటు విచారించిన అధికారులు**

**హైదరాబాద్ , జనవరి 20 :** ఎస్ఐబీ కార్యాలయంలో కాకుండా ఒక న్యూస్ చానల్ యజమానికి చెందిన ప్రదేశంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన అంశంపై సిట్ అధికారులు మాజీ మంత్రి హరీశ్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది. 'ఆ న్యూస్ చానల్ యజమానికి, అతనికి సహకరించిన ఎస్ఐబీ బృందానికి మీరేమైనా ఫోన్ నంబర్లు ఇచ్చి ట్యాపింగ్ చేయాలని కోరారా లేకపోతే నాటి ఎస్ఐబీ బృందంలోని తిరుపతన్న, ప్రణీత్‌రావు, చానల్ యజమాని శ్రవణ్ రావుతో ఫోన్లో అన్నిసార్లు ఎందుకు మాట్లాడారు. అని ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి హరీశ్ రావును సిట్ అధికారులు మంగళవారం ఏడున్నర గంటల పాటు విచారించారు. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు హరీశ్ వచ్చారు. న్యాయవాదులతో కలిసి వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. విచారణకు కేవలం ఒక్కరే రావాలని, న్యాయవాదులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో హరీశ్ రావు ఒక్కరే లోపలికి వెళ్లారు. సాయంత్రం 6.30 గంటల తర్వాత సిట్ అధికారులు వాంగ్మూలం నమోదు చేసి ఆయనను పంపివేశారు. హరీశ్‌ను ప్రధానమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారించామని, మరోసారి ఆయనను పిలిచే అవకాశం ఉందని సిట్ అధికారులు చెబుతున్నారు. హరీశ్ వాంగ్మూలాన్ని వీడియో సాక్ష్యాలతో నమోదు చేశామని దర్యాప్తు అధికారులు తెలిపారు. సిట్ దర్యాప్తు అధికారి, ఏసీపీ వెంకటగిరి చాలాసేపు హరీశ్‌ను ప్రశ్నించారు. ఆ తర్వాత ఎస్పీ రవీందర్ రెడ్డి కూడా కొద్ది సేపు ఆయనను ప్రశ్నించారని తెలుస్తోంది.

**మళ్లీ పిలుస్తం హరీశ్‌రావు విచారణ పూర్తికాలేదు:ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తాం సిట్ చీఫ్ సజ్జనార్ ప్రకటన**

**హైదరాబాద్, జనవరి 20:** పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విచారణ ఇంకా పూర్తికాలేదని స్పెషల్ సిట్ చీఫ్ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఎదుట విచారణ జరిగిందని పేర్కొన్నారు. అయితే, తన కుమారుడి విమాన ప్రయాణం ఉన్నందున విచారణ త్వరగా ముగించాలని హరీశ్ రావు విజ్ఞప్తి చేశారని, ఆయన అభ్యర్థన మేరకు త్వరగా ముగించామని తెలిపారు. కాగా, ఈ కేసు దర్యాప్తుతో సంబంధం ఉన్న సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ సంప్రదించొద్దని, ప్రభావితం చేయొద్దని, జోక్యం చేసుకోవద్దని ఆయనకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని పేర్కొన్నారు. అవసరమైతే తదుపరి విచారణ నిమిత్తం మళ్లీ పిలుస్తామని తెలియజేసినట్టు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 2024 మార్చి 10 నుంచి సమగ్ర దర్యాప్తు కొనసాగుతున్నదని, ఇప్పటికే కొంతమంది నిందితులపై ప్రధాన చార్జిషీటు దాఖలు చేశామని వివరించారు. కేసుకు సంబంధిం చిన ఇతర అంశాలపై ఇంకా లోతుగా దర్యాప్తు కొనసాగుతున్నదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ హరీశ్ రావును విచారిస్తున్నారంటూ తప్పుడు సమా చారాన్ని వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేశారు.